క్లుప్తంగా

నిధుల మంజూరు కోరుతూ వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): సత్యవోలు – వడ్డిగూడెం రహదారి ప్రతిపాదనలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. పెదపాడు మండలం సత్యవోలు – వడ్డీగూడెం రహదారి నిర్మాణం ప్రజలు చిరకాల వాంఛ అని పద్మశ్రీ అన్నారు. ఈ రహదారిని ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన-3 పథకంలో రూ.433.69 లక్షలతో నిర్మించేందుకు పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ ప్రతిపాదనలు ఆమోదం తెలిపి నిధులు మంజూరయ్యేలా చొరవ తీసుకోవాలని పద్మశ్రీ కోరారు.

నేడు ఎమ్మెల్యే కొఠారుతో కొల్లేరు పెద్దల సమావేశం

ఏలూరు రూరల్: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరితో కొల్లేరు గ్రామాల పెద్దలు మంగళవారం సమావేశం కానున్నట్టు వైఎస్సార్ సీపీ ఏలూరు రూరల్ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్ తెలిపారు. ఉదయం 11 గంటలకు కొండలరావుపాలెంలో నిర్వహించే ఈ సమావేశానికి పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక, కొక్కిరాయిలంక, గుడివాకలంక గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు హాజరౌతారని పేర్కొన్నారు.

సీఎం జగనన్నకు అండగా ఉండాలి

- ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు నాని
- 47, 48 డివిజన్లలో కార్యకర్తల సమావేశం



47వ డివిజన్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నాని, కోఆప్షన్ సభ్యుడు పెదబాబు



48వ డివిజన్‌లో ముఖ్య కార్యకర్తలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన పట్ల ప్రజలంతా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్నకు రెండోసారి పట్టం కట్టాలని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని కోరారు. ఏలూరు నగరంలోని 47వ డివిజన్ ఇజ్రాయేలుపేట, 48వ డివిజన్ ముట్లకోనేరురోడ్డు, చిట్టిబొమ్మ రంగారావు ఇంటి వద్ద వైఎస్సార్ సీపీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. 47వ డివిజన్ ఇన్‌చార్జి, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, 48వ డివిజన్ కార్పొరేటర్, మహిళా అధ్యక్షురాలు సున్నా స్వాతి శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే నాని హాజరయ్యారు. కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు స్థానిక మహిళలు, అభిమానులు, యువతతో మమేకమవుతూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ఇంటికొక ఉద్యోగం ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని, రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని దారుణంగా మోసం చేశారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు అందజేస్తామంటూ ఇచ్చిన ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేసి, తన చిత్తశుద్ధిని చాటుకున్నారని వివరించారు. జగన్ ఇవ్వని హామీలైన స్కూల్స్ నాడు-నేడు, హాస్పటల్స్ నాడు-నేడు చేస్తూ విద్యా, వైద్యరంగాలను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్‌తోపాటు రైతు భరోసా కేంద్రాలు, పంటల బీమా, రైతు భరోసా సొమ్ములు ఇస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ రెండోసారి పార్టీని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏలూరు కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్, నగర యువజన అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర, పార్టీ నాయకులు సున్నా కిషోర్, పిట్టా ధనుంజయ్, మేతర సురేష్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేద్దాం



ఏలూరు పవరుపేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్ : ఆరోగ్యవంతమైన సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రెండు పోలియో చుక్కలు వేయడం ద్వారా తమ చిన్నారుల ఆరోగ్యానికి భరోసా కల్పించినట్లేనని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు 34వ డివిజన్ పవరుపేట ప్రాంతంలో చిన్నారులకు ఎమ్మెల్యే నాని పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఏలూరు జిల్లా వ్యాప్తంగా సుమారు లక్షా 95 వేల మంది చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. జిల్లాలో 1755 పల్స్ పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి 0-5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి భవిష్యత్ తరాల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్, డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు



వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు టౌన్: జిల్లాలో ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నామని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి చెప్పారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల వేదిక స్పందనలో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన బాధితుల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50కుపైగా ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రజలు మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంటుందని, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్యసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో భోజన సదుపాయాన్ని కల్పించారు.

స్పందనలో ఫిర్యాదులు ఇలా..

- ఇన్‌స్టాగామ్‌లో ఒక వ్యక్తి తన పేరుతో అకౌంట్ ఓపెన్ చేసి డబ్బులు కావాలంటూ ఫ్రెండ్స్‌ను అడుగుతున్నారని, అతనిపై హనుమాన్ జంక్షన్‌లో ఫిర్యాదు చేయగా ఎవరు డబ్బులు వారికి ఇస్తానని చెప్పి మరోసారి అదే పని చేస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఏలూరు సత్రంపాడుకు చెందిన మహిళా డెంటిస్టు ఫిర్యాదు చేశారు.
- తనను ఒక వ్యక్తి ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుని, అనంతరం పట్టించుకోవడంలేదని, ఇల్లు వదిలి వెళ్లిపోయాడని, ఇంట్లో మామ, ఆడపడుచులు వేధిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని లింగపాలెం మండలం పాశ్వానగరం గ్రామానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేసింది.

నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలి



ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థి దశ నుంచే నూతన ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలకు కృషి చేయాలని జిల్లా లయన్స్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు అన్నారు. స్థానిక న్యూ అశోక్ నగర్‌లోని లయన్స్ క్లబ్ కాంప్లెక్స్‌లో ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్, ఏలూరు సన్‌రైజ్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సృజన పేరుతో సోమవారం సైన్స్ అండ్ ఆర్ట్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాణిక్యాలరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని అన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఈఓలు ఎ.రవి ప్రకాష్, రూపావతు రంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులను శాస్త్రీయంగా మేధావులుగా తీర్చిదిద్దడానికి ఎన్నో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జింగిల్‌బెల్స్ విద్యార్థులు ప్రదర్శించిన అయోధ్య రామమందిరం నమూనా, వివిధ దేశాల కరెన్సీ, నాణాల ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కడియాల విజయలక్ష్మి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాకరాల వేణుబాబు, ఎల్ వెంకటేశ్వరరావు, కేబీ రావు, కూర్మా శ్రీనివాస్, వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం

- ఏలూరుకు ప్రత్యేక సాయుధ బలగాలు
- పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి



సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి



ఏలూరులో ప్రత్యేక సాయుధ బలగాల పుట్ పెట్రోలింగ్



డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో పుట్ పెట్రోలింగ్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించటంతోపాటు ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్టు ఎస్పీ డి.మేరీ ప్రశాంతి చెప్పారు. ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక సాయుధ బలగాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాకు కేటాయించిన కేంద్ర సాయుధ బలగాలతో వారి విధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మేరీ ప్రశాంతి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిస్పక్షపాతంగా నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. పోలీస్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. ప్రత్యేక సాయుధ బలగాల పహారా ఉంటుందని చెప్పారు. ఓటర్లను భయపెట్టినా, ప్రలోభ పెట్టినా ఎన్నికల నియమావళి మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏలాంటి అసాంఘిక చర్యలకు తావులేకుండా అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా పోలింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమావేశంలో ఏలూరు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ శేఖర్, ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఉన్నారు.

పుట్ పెట్రోలింగ్

ఏలూరు నగరంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఏలూరు డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నగరంలో ప్రత్యేక సాయుధ బలగాలతో పుట్ పెట్రోలింగ్ చేపట్టారు. టూటౌన్, వన్‌టౌన్ ప్రాంతాల్లో టూటౌన్ సీఐ ప్రభాకర్, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్, ఏఆర్ ఆర్ఐ పవన్‌కుమార్, ఎస్సై సాధిక్ తోపాటు సాయుధ బలగాలు రోడ్లవెంట నడుస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలు ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా పుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	38
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	45
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	--
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	25

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	15
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	30
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	33
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	26
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	34
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	28
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	29

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	16	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	36	చిక్కుడు కాయలు	56
వంకాయలు (కాంతులు)	40	చామదుంపలు	64
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	05, 07, 10
బెండకాయలు	30	కంద	64
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	40
కాకర కాయలు	36-52	కీరా దోస	30
బీరకాయలు	24	ఫ్రెంచ్‌బీన్స్	74
కాలీఫ్లవర్	30	అల్లం	120
క్యాబేజీ	26	కొత్తిమీర (కట్ట)	18
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	28	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	24-28	గోంగూర	08
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	20	బఠాణీ	--
ఆనపకాయ (1)	20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	30

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

ఏలూరు (టూటౌన్): బాలికలు చట్టాలు, హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ ఏలూరు అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎ.పద్మావతి కోరారు. ఉమెన్స్‌డే సెలబ్రేషన్స్‌లో భాగంగా స్థానిక యాదవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్ర పరిధిలోని శ్రీ సూర్య మోడల్ స్కూల్‌లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మావతి మాట్లాడుతూ చట్టాలు, మహిళల హక్కులు, బాల్య వివాహాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థినులు చదువుతో పాటు హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఒకటో సెక్టార్ సూపర్‌వైజర్ బి.మంగ, మహిళా పోలీస్ సౌఖ్య, శ్రీ సూర్యమోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖరరావు, స్కూల్ స్టాఫ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

ఈ-చలానాల రద్దు కోరుతూ వినతి

ఏలూరు (టూటౌన్): ఆటోలు, క్యాబ్‌లపై ఈ-చలానాలు రద్దు కోరుతూ ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌పోర్టు కమిషనర్, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావులకు సోమవారం అమరావతిలో వినతి పత్రం ఇచ్చినట్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, జిల్లా కార్యదర్శి జె.గోపి తెలిపారు. ఏలూరు నగరంలో సీసీ కెమేరాల ద్వారా విధించిన ఈ-చలానాలు రద్దు చేయాలని, స్టాప్ లైన్, జీబ్రా లైన్ క్రమబద్ధీకరించాలని, సాంకేతిక లోపాలతో ఉన్న సిగ్నల్స్‌ను సరి చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు బి.సూరిబాబు, సీహెచ్ అమర్ కుమార్ తదితరులు పాల్గొన్నట్టు తెలిపారు.

సంగీత సేవ అభినందనీయం



ఆలపాటి నాగేశ్వరరావును అవార్డుతో సన్మానిస్తున్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ ప్రారంభించి గత 22 సంవత్సరాలుగా ఎస్‌పీఎస్ వాసు సంగీత రంగానికి చేస్తోన్న సేవ అభినందనీయమని పలువురు అతిథులు పేర్కొన్నారు. నగరానికి చెందిన ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ 22వ వార్షికోత్సవాన్ని ఆదివారం రాత్రి స్థానిక రామకృష్ణాపురంలోని సాహిత్య మండలిలో వైభవంగా నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ వాసు ఏలూరు పరిసర ప్రాంతాలకు చెందిన ఎంతోమందికి సంగీత రంగంలో ఉపాధి కల్పించడం కోసం నగరంలో రికార్డింగ్ థియేటర్‌ను నెలకొల్పి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో అత్యున్నత సేవలు అందించిన ఆలపాటి నాగేశ్వరరావుకు కళాపోషకరత్న, పెదపాటి రామకృష్ణకు కళాసేవకరత్న, ఎన్‌వీ గంగాభవానికి కళా సరస్వతి అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌పీఎస్ మ్యూజిక్ అకాడమీ విద్యార్థులు నిర్వహించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఎస్‌పీఎస్ వాసు, వహిదా వాసు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ కల్చరల్ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, తెలుగు రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు, హిందూ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయ రాజు, ఫాదర్ టి.ఇమ్మానియేలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఏలూరు 7వ అదనపు జిల్లా కోర్టులో - ఏలూరు

ఇ.పి.నెం.531/2021
ఇన్
ఎ.ఒ.ఎస్.పి.నెం.58/2014

డిక్రీస్
మెస్సర్స్: శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్
హనుమాన్ జంక్షన్ / అప్పనవీడు - బి.హెచ్.ఆర్
మరియు
వి.దుర్గారావు మరియు ఇతరులు - జె.డిఆర్స్

పై నెంబరు ఇ.పి. గ్రంథములో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో వేలం వేయబడును. ... పాటలో పాల్గొనవచ్చును. వేలము ది.22.03.2024 వ తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ద్వారా వేలం వేయబడును. ... ద్వారా తెలియపర్చనైనది.

షెడ్యూలు

West Godavari District, Vatluru sub-District, Pedapadu Mandal, Vatluru Grama panchayat and Village, accounts R.S.No. **125/1,126/3, 132/4, 133/1 & 2132/4** layout Plan Pr No. **7/88**, an extent of AC.6.28 in which an extent of Ac.0.39 cents plot No.45, an extent of **400** Squre yards or 335 Square meters vacant is **Bounded by :**

East : Property sold to others in same survey number
west : Road
North : Remaining site in same survey number
South : Plot No.45 site.

Total extent in the above boundaries 400 sq yards in equal to 335 -sq.meters with all easementary rights over the schedule property

DHR Value : Rs.**40,00,000/-**
Amin value : Rs.**60,00,000/-**

(7వ అదనపు జిల్లా కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

MUNTA SATISH, Advocate
Eluru

సీఎం అభినందన సభకు తరలిన నాయకులు



సభకు ప్రదర్శనగా వెళుతున్న నాయకులు

ఏలూరు (టూటౌన్) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పాటుచేసిన అభినందన సభకు దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం విజయవాడ తరలివెళ్లారు. ఏలూరు పాత బస్టాండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలవాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా విజయవాడ తరలివెళ్లారు. వీరిలో రవిప్రకాష్, దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి బేతాళ జయసుధ, పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జక్కం వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పింగుల ఇథియాతోపాటు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం జగన్ అభినందన సభకు మంత్రి జోగి రమేష్, బ్లడ్ క్యాప్ చైర్మన్ రవికుమార్, రోమన్ రైతస్ రాష్ట్ర సభ్యులు శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ కల్పనా రెడ్డి తదితరలు పాల్గొన్నట్టు చెప్పారు.